

మొక్కజొన్న మరియు వేరుశనగ అంతరపంట

## ముఖ్య సూచనలు:

- ప్రధానపంట అయిన మొక్కజొన్న మొక్కల సాంద్రత ఎట్టి పరిస్థితుల్లోను సిఫారసు చేసిన వాటి కంటే (5–6 మొక్కలు ఒక చదరపు మీటరుకు) తగ్గరాదు.
- మురుగు నీరు నిలిచే నేలల్లో, ఆమ్ల, క్షార, చౌడు నేలల్లో పంటను సాగుచేయరాదు.
- జింక్ లోపం కనిపిస్తే (ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారటం) ఎకరానికి 20–25 కిలోల జింక్‌సల్ఫేట్ దుక్కిలో వేయాలి లేదా 2 గ్రాముల జింక్ సల్ఫేట్ లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలి.
- ధాన్యపు పంటలలో పప్పుజాతి పంటలను అంతరపంటగా సాగుచేసినప్పుడు ధాన్యపు పంటకు సిఫారసు చేసిన నత్రజని మోతాదు వేస్తే అంతరపంటకు సరిపోతుంది.
- అదే భాస్వరం, పొటాష్ ఎరువులైతే 1/8 నుంచి 1/4వ వంతు అంతరపంటకు సిఫారసు చేసిన మోతాదు అదనంగా వేయాలి.
- పంట సున్నిత దశలో అంటే పూతదశకు ముందు, పూతదశలో, గింజలు పాలుపోసుకొనే దశల్లో నీటి ఎద్దడి లేకుండా ఏర్పాటు చేయాలి.
- మొక్కజొన్నను ఎక్కువగా ఆశించే కాండం తొలుచు పురుగు నివారణకు ఎండోసల్ఫాన్ మందును 2 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి, పంట మీద పిచికారీ చేయాలి. పురుగు ఉధృతి తగ్గకపోతే 15 రోజుల వ్యవధిలో మరల మందును పిచికారీ చేయాలి.
- ఆకు మాడు తెగులు నివారణకు పూతదశలో 2.5 గ్రాముల మాంకోజెబ్‌ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- మొక్కజొన్నను రబీలో వరి పండించడానికి తగు నీటి వసతి లేని భూములలో సైతం ఆరుతడి పంటగా పండించవచ్చు.
- పైన సూచించిన విషయాలను పాటించిన ఎడల మొక్కజొన్న వర్షాకాలపు ఏకపంటగా రమారమి 20–25 క్వింటాళ్ళ దాకా దిగుబడి ఇవ్వగలదు.
- ఇది పశువుల మేతగా కూడా చక్కగా ఉపయోగపడుతుంది. పశువుల మేతగా లభ్యమయ్యే మొక్కజొన్న రకాలు (ఆఫ్రికన్ టాల్) అందుబాటులో వున్నాయి.
- తెల్ల మొక్కజొన్న కంటే పసుపుపచ్చ మొక్కజొన్న పండించడం రైతుకు లాభదాయకం. దీనికి ముఖ్యకారణం ఈ మొక్కజొన్న కోళ్ళకు దాణాగానే కాదు తినటానికి కూడా పనికివస్తుంది.


మరిన్ని వివరాలకు సంప్రదించండి :

**కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ**

సైదాబాద్ పోస్ట్, సంతోష్‌నగర్, హైదరాబాద్–500 059, ఫోన్: 040–24530161, 24530177

**బి.ఎ.ఐ.ఎఫ్. ఇన్‌స్టిట్యూట్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్-కె**

జోనల్ ఆఫీస్, డో.నెం. 7–133/2, సంతోష్ కాలని, సరస్వతి శిశు విహార్ దగ్గర, జడ్చర్ల–509 302, మహబూబ్‌నగర్ జిల్లా, ఆం.ప్ర.


DFID-NRSP-R8192

# మొక్కజొన్న సాగులో మెళకువలు




DFID Natural Resource System Programme

భాకృఅనుప ICAR

కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ

సంతోష్‌నగర్, హైదరాబాద్–500 059

మన రాష్ట్రంలో మొక్కజొన్న పంటను ఉత్తర తెలంగాణా (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ (ఉత్తర భాగం), వరంగల్ (వాయవ్య భాగం తప్ప) ప్రాంతంలో విరివిగా పండించు చున్నారు. ప్రస్తుతం దక్షిణ తెలంగాణా ప్రాంతములలో (రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ (ఆగ్నేయంభాగం తప్ప), వరంగల్ వాయువ్యభాగం మరియు మెదక్ జిల్లాలో (దక్షిణభాగం) కూడా ఎక్కువగా పండిస్తున్నారు. మొక్కజొన్న ఆహారపంటగానేకాక, కోళ్ళ దాణా రూపంలోను, పశువుల మేతగాను, వివిధ పరిశ్రమలలో ముడిసరుకుగాను, పేలాల పంటగాను సాగుచేయబడుతుంది. ఈ ప్రాంతంలో వర్షపాతం సరిగా లేక బెట్ట పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కావున మొక్కజొన్నను ఏకపంటగానే కాక మరియు ఇతర పంటలలో అంతరపంటగాను సాగుచేసుకొనవచ్చును.

## అనుకూలమైన మొక్కజొన్న రకాలు:

**సంకరజాతి రకాలు:** డి.హెచ్.యం-103 (105-120 రోజులు), డి.హెచ్.యం-105 (105-120 రోజులు), డి.హెచ్.యం-107 (90-100 రోజులు), డి.హెచ్.యం-109 (85-95 రోజులు), త్రిశూలత

**ప్రత్యేక రకాలు:** అంబర్ పాప్ కార్న్ (95-105 రోజులు), మాధురి (75-85 రోజులు)

**సింథటిక్స్/కాంపోజిట్స్:** అశ్విని (95-105 రోజులు), హర్ష (95-100 రోజులు), వరుణ్ (95-105 రోజులు) మరియు కొన్ని ప్రైవేట్ రకాలను కూడా రైతాంగం సాగుచేస్తున్నారు. సాధారణ పరిస్థితులలో దీర్ఘకాలిక సంకరజాతి రకాలను, వర్షాభావ పరిస్థితులలో స్వల్ప మరియు మధ్యకాలిక వంగడాలను విత్తుకోవాలి.

## యాజమాన్య పద్ధతులు:

ఖరీఫ్ మొక్కజొన్నను సాధారణంగా జూన్ 15 నుండి జులై 15 వరకు విత్తుతారు. అదే రబీలో అయితే అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు విత్తుతారు. ఎకరానికి సాధారణ రకాలు 7 కిలోలు, పాప్‌కార్న్, మాధురి రకాలు 5-6 కిలోల విత్తనం అవసరం ఉంటుంది. మాంకోజెబ్ 3 గ్రాముల మందును కిలో విత్తనానికి వాడి విత్తనశుద్ధి చేసుకోవాలి. బోదె నాగలితో సాలుకు సాలుకు మధ్య 60-75 సెం.మీ. దూరం, మొక్కకు మొక్కకు మధ్య 20-25 సెం.మీ. ఎడం ఉండేటట్లు, 2 లేదా 3 సెం.మీ. లోతులో బోదె సాళ్ళ కుడివైపు 1/3 ఎత్తులో విత్తుకోవాలి. ప్రత్యేక రకాలకు సాలుకు సాలుకు మధ్య 60 సెం.మీ. మొక్కకు మొక్కకు మధ్య 20 సెం.మీ. సరిపోతుంది. వర్షాధారపు పంటకు ఎరువులు



మొక్కజొన్నలో అంతరపంటగా కంది

వేసిన తర్వాత మట్టిని మొక్క కుదుళ్ళకు ఎగదోయాలి. మొక్కజొన్న పంటకు సుమారు 400-500 మి.మీ. దాకా నీటి పరిమాణము కావలసి వుంటుంది. మొక్కజొన్న సాగు చేసే కాలము మరియు నీటి వసతులపై ఎరువుల వాడకం ఆధారపడి ఉంటుంది. నీటివసతి కల భూములలో ఎకరానికి 48 కి.గ్రా. నత్రజని, 24 కి.గ్రా. భాస్వరం, 20 కి.గ్రా. పొటాష్ ఎరువులను వేస్తే అధిక దిగుబడి పొందవచ్చు. మొత్తం భాస్వరం, పొటాష్ ఎరువులను ఆఖరి దుక్కిలో వేయాలి. నత్రజని ఎరువులను మాత్రం రెండు దఫాలుగా విభజించి సగం ఆఖరి దుక్కిలో, మిగిలిన నత్రజనిని విత్తిన 30 రోజుల తర్వాత పై పాటుగా వేసుకోవాలి. అలాగే వర్షాధారపు పంటకు ఎకరానికి 36 కి.గ్రా. నత్రజని, 20 కి.గ్రా. భాస్వరం మరియు 16 కి.గ్రా. పొటాష్ ఎరువులను పైన పేర్కొన్న విధంగా వేసుకోవాలి (ఎకరానికి 75 కి.గ్రా.ల 14:35:14 కాంప్లెక్స్ ఎరువును విత్తే సమయానికి మరియు 50 కి.గ్రా.ల యూరియాను విత్తిన 30 రోజుల తర్వాత పైపాటుగా వేసుకోవాలి). జింకు లోపం ఉంటే ఎకరానికి 20-25 కి.గ్రా. జింక్ సల్ఫేట్ లేదా 2 గ్రా. జింక్ సల్ఫేట్ లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి.

## మొక్కజొన్నలో అంతరపంటలు మరియు వాటి ప్రయోజనాలు:

- మొక్కజొన్నలో అంతరపంటగా కంది (ఎల్.ఆర్.జి-30, పి.ఆర్.జి-100) వేరుశనగ (టి.ఎమ్.వి-2, జె.ఎల్-24) పెసర (ఎమ్.ఎల్-267, ఎల్.జి.జి-450), అలసంద (బెబ్బర్లు) (సి-152) లను సాగు చేసుకొనవచ్చును. రెండు నుండి ఆరుసాళ్ళ మొక్కజొన్న తర్వాత కంది, పెసర, అలసందలను రెండు సాళ్ళు నుంచి నాలుగు సాళ్ళ వరకు సాగు చేసుకొనవచ్చును.
- మొక్కజొన్నలో అంతరపంటలుగా గోరుచిక్కుడు (పూసానౌబహార్) వంటి కూరగాయలను కూడా సాగుచేసుకొనవచ్చును.
- అంతరపంటల సాగులో కలుపు సమస్య తక్కువగా ఉంటుంది. దీనికి ముఖ్యకారణం మొక్కల సాంద్రత ఎక్కువగా ఉండటం, పంటలతో నేలకప్పబడి ఉండటం.